# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 39 | శుక్రవారం 10, అక్టోబర్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


## రిజర్వేషన్లపై సుప్రీంకు వెళ్లే యోచనలో
# రేవంత్ సర్కారు

**స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే**

**రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని స్పష్టం చేసిన మంత్రి శ్రీహరి**

**బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై అడ్డుకుంటున్నాయని ఆరోపణ**

**బీసీలు నిరాశ చెందవద్దని మంత్రి భరోసా**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్9పై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. అయితే, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరతామని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో బీసీ వర్గాలు ఏమాత్రం నిరాశ చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ అంశంపై న్యాయపరంగా పోరాడేందుకు ..మిగతా 2లో






# బీసీ రిజర్వేషన్ల జీవోపై
# హైకోర్టు స్టే

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు**

**హైకోర్టులో పిటిషన్లు దాఖలు**

**రెండ్రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు**

**జీవో అమలును నిలిపివేస్తూ**

**హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు**

**నిలిచిపోయిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ**

**నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు**

**చేయాలని ప్రభుత్వానికి ఆదేశం**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో (నెంబర్ 9)పై హైకోర్టు స్టే విధించింది. కౌంటర్ దాఖలు చేయటానికి ప్రభుత్వానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్ పై అభ్యంతరాలు తెలియ చేయటానికి పిటిసనర్లకు మరో రెండు వారాల గడువు విధించింది. స్టే జారీ చేసిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పడినట్టయ్యింది. కాగా, 9వ నెంబర్ జీవోపై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో బీసీల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. న్యాయంగా దక్కాల్సిన రిజర్వేషన్లను సాధించుకోవటానికి మండల్ కమిషన్ లాంటి ఉద్యమానికి సిద్ధమని బీసీ నేత ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. దీనిపై సీఎం స్పందన వచ్చిన తరువాత భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. మరోవైపు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నేడు రాష్ట్ర వ్యాప్త బంద్ కు పిలుపునిచ్చింది. కాగా, బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్ర చేశాయని కాంగ్రెస్ మంత్రులు ఆరోపించారు. బీసీలకు రిజర్వేషన్లు ..మిగతా 2లో



## స్థానిక ఎన్నికలపై స్టేతో
# తీవ్రనిరాశ

**బీసీ రిజర్వేషన్లపై**

**జాప్యానికికేంద్రానిదే బాధ్యత**

**రాష్ట్ర బీజేపీ నాయకులు**

**చొరవ చూపాలి**

**9వ షెడ్యూల్ లో చేర్చేందుకు**

**రాజ్యాంగ సవరణ చేయాలి**

**సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని**

02



02

## బీసీ రిజర్వేషన్లపై
# కాంగ్రెస్ మోసం

**42 శాతం హామీ రేవంత్ రెడ్డి**

**ద్వారా నిలబడలేకపోవడం**

**న్యాయస్థానంలో నిలబడని**

**జీఓ వల్ల వివాదం**

**ఎన్నికల సమీపంలో కాంగ్రెస్**

**వ్యూహాలు , బీసీ ప్రతికూలత**

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధి

**హైకోర్టులో ఇచ్చిన తీర్పు**

**కాపీ అందిన తర్వాత**

**మా ఆలోచన చెప్తాం**

**ఈ నెల 30 లోపు ఎన్నికలు**

**పెట్టాలని హైకోర్టు చెప్పింది**

**ఎన్నికలు జరపడానికి 42**

**శాతం బీసీ లకు రిజర్వేషన్**

**ఇవ్వాలని ప్రయత్నం చేశాం**

**2018లో బీఆర్ఎస్**

**ప్రభుత్వం రిజర్వేషన్**

**కటాఫ్ 50 శాతం చేస్తూ**

**చట్టం చేసింది**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి అవగాహన చేసుకుని తదుపరి ..మిగతా 2లో



# స్టే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే..

**రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్**

**బీసీ రిజర్వేషన్స్ ను ఎత్తుకుంది**

**గవర్నర్ కు బిల్లు పంపించి**

**3 నెలలు కూడా ఓపిక పట్టలేదు**

**జీవో ఇచ్చి షెడ్యూల్**

**ప్రకటించడం వెనక ఉన్న మతలబేంటి?**

**బీజేపీపై బద్నాం నెట్టివేస్తున్నారు**



06

## బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే
# స్థానిక' ఎన్నికలకు వెళ్తాం

**42 శాతం రిజర్వేషన్‌లతోనే ఎన్నికలకు**

**కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతాం**

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



02

# అమ్మలా ఆలోచిస్తున్నా

**గ్రూప్1 విషయంలో**

**ప్రభుత్వ తప్పులు**

**ఎండగడతామన్న కవిత**

**15వ తేదీ వరకు నిరసన**

**కార్యక్రమాల**

**నిర్వహిస్తామని వెల్లడి**

**నియామకాలు**

**రద్దు చేసి మళ్లీ**

**పరీక్ష పెట్టాలని డిమాండ్**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణలో గ్రూప్1 నియామకాల వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వరుస ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గ్రూప్1 అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.

ఈ నెల 15న డివిజన్ బెంచ్ వెలువరించబోయే తీర్పు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని కవిత పేర్కొన్నారు. అందుకే, ఆ రోజు వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగించేందుకు వివిధ కార్యక్రమాలను రూపొందించినట్లు ఆమె స్పష్టం చేశారు. విద్యార్థి అమరవీరుల సాక్షిగా తమ పోరాటాన్ని నిన్ననే ప్రారంభించామని ఆమె గుర్తుచేశారు.

గ్రూప్1 నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఫలితాలు వెలువడే వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం తప్పులు చేసిందని కవిత తీవ్రంగా విమర్శించారు. ఈ అంశాన్ని తాను శాసన మండలిలో ప్రస్తావించినప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ..మిగతా 2లో

## ఆరు గ్యారెంటీల లాగే
# బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

**స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే**

**కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందన్న హరీశ్ రావు**

**ఆరు గ్యారెంటీల లాగే బీసీలను మోసం చేసే ప్రయత్నమని విమర్శ**

**చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ వేదికగా పోరాడాలని రేవంత్ కు సవాల్**

**కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్**

**ఢిల్లీ పోరాటంలో కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమని ప్రకటన**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. ఈ పరిణామంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. బీసీలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోందని, బీసీలను మరోసారి మోసం ..మిగతా 2లో



ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
10.10.2025
శుక్రవారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com


## రిజర్వేషన్లపై సుప్రీంకు వెళ్లే యోచనలో
# రేవంత్ సర్కారు



మొదటిపేజీ తరువాయి

సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు.
గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఈ చారిత్రక నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. అయితే, ప్రతిపక్షాలు దీన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. "ఈ కేసు వేసింది బీఆర్ఎస్ పార్టీనే. బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ఈ కుట్రకు పాల్పడింది" అని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తరపున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించినప్పటికీ, స్టే రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వం తదుపరి అనుసరించబోయే వ్యూహంపై మంత్రి శ్రీహరి స్పష్టతనిచ్చారు. హైకోర్టు జారీ చేసిన తీర్పు పూర్తి కాపీ చేతికి అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం, హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేయాలా లేదా ఇతర న్యాయపరమైన చర్యలు చేపట్టాలా అనే విషయంపై తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. బీసీల సామాజిక న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడతామని, ఈ రిజర్వేషన్ల అమలు తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.
మరోవైపు, జీవో9పై హైకోర్టు స్టే విధించడం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల్లో ఆందోళనను రేకెత్తించింది. ఈ పరిణామం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడానికి కారణమవుతుందేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సామాజిక న్యాయానికి సంబంధించిన అంశంగా భావిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని మొదటి నుంచి విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి అడుగుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీసీ సంఘాలు మాత్రం ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ, రిజర్వేషన్ల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నాయి.

# బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే

మొదటిపేజీ తరువాయి

దక్కటం ఆ రెండు పార్టీలకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు. అందుకే ఇంప్లీడ్ పిటిషన్లు కూడా వేయలేదన్నారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండటం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అయినా, చెప్పిన ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించటానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు.
బీసీ రిజర్వేషన్ల అంశానికి సంబంధించి హైకోర్టులో జరిగిన రెండో రోజు విచారణ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలతో ప్రారంభమైంది. బీసీ కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఆ తరువాత ఇంటింటికి వెళ్లి సర్వే చేసినట్టు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని చెప్పారు. సర్వే జరిగినపుడు ఏ ఒక్కరూ అభ్యంతరాలు వ్యక్తం చేయలేదన్నారు. ఇక, సర్వేలో బీసీ జనాభా 57.6శాతం ఉన్నట్టుగా స్పష్టమైందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు కూడా అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతులను పలికాయన్నారు. అనంతరం ఈ బిల్లును ఆమోదం కోసం రాష్ట్ర గవర్నర్, భారత రాష్ట్రపతికి పంపించటంతోపాటు ప్రభుత్వం జీవో జారీ చేసిందని చెప్పారు. మార్చి నుంచి బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నట్టు చెప్పారు. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం ఆరు నెలలు గడిచిపోయిన నేపథ్యంలో బిల్లుకు గవర్నర్ ఆమోదం లభించినట్టుగానే పరిగణించాల్సి ఉంటుందన్నారు.
మరో సీనియర్ న్యాయవాది రవివర్మ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లపై రాజ్యాంగంలో ఎలాంటి సీలింగ్ లేదని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు కలిపి 85శాతం జనాభా ఉన్నట్టు చెప్పారు. ఈ మూడు సామాజిక వర్గాలకు సంబంధించి బీసీలకు కల్పించిన 42శాతం రిజర్వేషన్లతో కలిపి 67శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇస్తున్నట్టు వివరించారు. మిగితా 15శాతం జనాభాకు 33శాతం ఇంకా ఓపెన్‌గానే ఉన్నట్టు చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయటానికి ప్రభుత్వానికి 4వారాలపాటు సమయం ఇచ్చింది. ఇక, ప్రభుత్వం దాఖలు చేసే కౌంటర్ పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే పిటిషనర్లు రెండు వారాల్లోపు కౌంటర్ ద్వారా తెలియచేయాలని పేర్కొంది. రిజర్వేషన్ల జీవోపై స్టే ఇచ్చిన నేపథ్యంలో ఆరు వారాలపాటు స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడినట్టయ్యింది.

**ఆ రెండు పార్టీల వల్లే...**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీధర్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆరోపించారు. రెండో రోజు వాదనల సందర్భంగా ముగ్గురూ కోర్టుకు వచ్చి వాదనలు విన్నారు. హైకోర్టు స్టే విధించిన తరువాత కోర్టు నుంచి బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండటానికి కారణం బీజేపీ పార్టీ అని విమర్శించారు. ఇక, బీఆర్ఎస్ కు కూడా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వటం ఇష్టం లేదన్నారు. అందుకే కోర్టులో విచారణ జరుగుతున్నా కనీసం ఇంప్లీడ్ పిటిషన్ వేయలేదన్నారు. అయినా, కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు న్యాయ పోరాటంతోపాటు వీలైన అన్ని మార్గాల్లో ప్రయత్నిస్తామన్నారు.




**హైకోర్టు వద్ద ఉద్రిక్తత...**

బీసీ రిజర్వేషన్ల జీవోపై స్టే ఇవ్వటంతో బీసీ సంఘాల నాయకుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో హైకోర్టు 4వ నెంబర్ గేటు వద్ద ఆయా సంఘాల నాయకులు ఆందోళన జరిపారు. వియ్ డిమాండ్ జస్టిస్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అక్కడ మీడియాతో మాట్లాడిన బీసీ నాయకుడు ఆర్.కృష్ణయ్య బీసీలకు నోటిదాకా వచ్చిన ముద్దను అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యల కారణంగానే ఈ అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రభుత్వ స్పందన చూశాక రాష్ట్ర వ్యాప్త బంద్ కు పిలుపునిస్తామన్నారు. న్యాయమైన రిజర్వేషన్లను సాధించుకోవటానికి మండల్ కమిషన్ లాంటి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. బీసీలకు పదవులు దక్కుతుంటే కొందరు ఓర్వలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి కార్యాచరణను రూపొందించుకుని బీసీల సత్తా ఏమిటో నిరూపిస్తామన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రతినిధులు నేడు రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధి

మొదటిపేజీ తరువాయి



చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్ ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదు" అని అన్నారు.
భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం" అని స్పష్టం చేశారు. "మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయి" అని భట్టి విమర్శించారు. "గవర్నర్ బిల్లును మూడు నెలలు ఆపి ఉంచినా, నిర్ణయం తీసుకోకపోతే అది చట్టంగా మారినట్టే. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుదనమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయస్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. "మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారు" అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

## బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే
# 'స్థానిక' ఎన్నికలకు వెళ్తాం

- 42 శాతం రిజర్వేషన్‌లతోనే ఎన్నికలకు
- కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతాం
- కాంగ్రెస్ శ్రేణులు ధైర్యంగా ఉండాలి
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

బీఆర్ ఎస్ ప్రభుత్వం విధించిన 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ వలనే బీసీలకు 42 శాతం అమలు కష్టతరంగా మారిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గురువారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ కోర్టు, చట్టాలను నమ్ముతుందన్నారు.
హైకోర్టులో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల పై కోర్టు స్టే ఇచ్చిందన్నారు. కోర్టు తీర్పు డాక్యుమెంట్ కాపీలు వచ్చిన తరువాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. బీసీ లకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేని బీజేపీ ,బీఆర్ఎస్ లు నోటికాడి ముద్దలాగుతున్నాయన్నారు. తాము బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి చిత్తశుద్ధితో అనేక కార్యక్రమాలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి తో పని చేసినందునే, బ్రిటిష్ కాలంలో చేసిన కుల సర్వే తర్వాత దేశంలో మొదటిసారి తెలంగాణలో శాస్త్రీయ బద్ధంగా సర్వే నిర్వహించామన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్నందునే కామారెడ్డి డిక్లరేషన్ ను ప్రకటించామన్నారు. ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు జరగాల్సి ఉన్నా... రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత నే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. సీఎం,కేబినెట్ పార్టీ అంత ఢిల్లీ వెళ్లి ధర్నా చేశామన్నారు. బీసీ సంఘాలు, కుల సంఘాలు ధర్నా చేస్తే బీజేపీ, బీఆర్ ఎస్ లు ఎందుకు చేయలేదు? అని ప్రశ్నించారు. తమ సీనియర్ నాయకులు వీహెచ్ లాంటి వారు హైకోర్టు లో ఇంప్లీడ్ అయితే , బీజేపీ, బీఆర్ ఎస్ నేతలు ఎందుకు ఇంప్లీడ్ కాలేదని ప్రశ్నించారు.
ఇక గురువారం పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన జూమ్ మీటింగ్ లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ ఇచ్చి, మొదటి విడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో నామినేషన్లు ప్రాసెస్ కూడా ప్రారంభం అయ్యాయన్నారు. దేశ చరిత్రలో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు అనేది ఒక పెద్ద సామాజిక విప్లవమన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ప్రజల్లో బాగా తీసుకుపోవాలన్నారు. ఓట్ చోరీ విషయంలో ఏఐసీసీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. అక్టోబరు 15 నాటికి సంతకాల సేకరణ చేసి ఏఐసీసీ కి పంపాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రతి గ్రామానికి 100 చొప్పున సంతకాల సేకరణ చేసి పంపించాలన్నారు. డీసీసీ అధ్యక్షులు, నియోజక వర్గాలలో ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లు ప్రత్యేక శ్రద్ధ తీస్కొని సంతకాల సేకరణ పూర్తి చేయాలన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

- 42 శాతం హామీ రేవంత్ రెడ్డి ద్వారా నిలబడలేకపోవడం
- న్యాయస్థానంలో నిలబడని జీఓ వల్ల వివాదం
- ఎన్నికల సమీపంలో కాంగ్రెస్ వ్యూహాలు , బీసీ ప్రతికూలత



తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ప్రదర్శించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేటీఆర్ ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పేర్కొన్నారు, ఇన్నాళ్లపాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీను నిర్ధారించకుండా నిలిపి, రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కేటీఆర్ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానంలో నిలబడని జీఓ (గవర్నమెంట్ ఆర్డర్) ద్వారా బీసీలకు హామీ ఇచ్చినట్లు మభ్యపెట్టింది. కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచిన నేపథ్యంలో, ఎన్నికల సమీపంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసంని హైకోర్టు ఆపింది.
కేటీఆర్ చెప్పారు, కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక, ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ ప్రయోజనానికి వాడుకుంది. ఈ విధానం ద్వారా బీసీ లకు చెల్లించాల్సిన హక్కులు దుర్వినియోగం అయ్యాయని ఆయన దృష్టి సారించారు.కనీసం ప్రజా వ్యతిరేకత ఎదుర్కోవలసిన పరిస్థితిని సృష్టించిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిన గుణపాఠాన్ని తప్పనిసరిగా ఎదుర్కోవాల్సి ఉంటుంది అని కేటీఆర్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల చర్చను మళ్లీ చురకగా వేశాయి, ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీ పద్ధతులు , బీసీ సమూహాలపై గుండెపోటును రేకెత్తిస్తున్నాయి.

## స్థానిక ఎన్నికలపై స్టేతో తీవ్రనిరాశ

- బీసీ రిజర్వేషన్లపై జాప్యానికికేంద్రానిదే బాధ్యత
- రాష్ట్ర బీజేపీ నాయకులు చొరవ చూపాలి
- 9వ షెడ్యూల్ లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ చేయాలి
- సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విడుదలైన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ స్టే రావడం తీవ్ర నిరాశకు గురి చేసిందని సీపీఐ రాష్ట్రకార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం మీడియా ప్రకటన విడుదల చేశారు. బీసీలకు పెంచిన రిజర్వేషన్ జాప్యానికి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అన్నారు. ఇప్పటికే శాసనసభలో బిజెపి సహా అన్ని పక్షాలు రెండు సార్లు బిసి రిజర్వేషన్ 42 శాతానికి పెంచే బిల్లులనే ఏకగ్రీవంగా ఆమోదించాయని, దాంతో పాటు రిజర్వేషన్ పెంచుతూ జారీ చేసిన ఆర్డినెన్స్ కూడా ఉందన్నారు. ఈ మూడింటిని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కు పంపినప్పటికీ కేంద్రానికి పంపగా పెండింగ్ ఉన్నాయన్నారు. కేంద్రం వద్ద శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు నెలలు తరబడి పెండింగ్ ఉన్నందునే స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడానికి కారణమైందన్నారు. దీనికి పూర్తి బాధ్యత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిదే అన్నారు. తక్షణమే శాసనసభ ఆమోదించిన స్థానిక సంస్థలు, ఉద్యోగ, విద్య రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పన బిల్లులను ఆమోదిస్తే, ఎలాంటి ఆటంకాలు లేకుండా పెంచిన రిజర్వేషన్ ఎన్నికలు యథావిధిగా నిర్వహించవచ్చు అన్నారు. ఇప్పటికైనా బీజేపీ రాష్ట్ర నాయకులు ఇందుకు చొరవ చూపాని, 9వ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ అవసరమేతే కేంద్రం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బీసీల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూసీ) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. 2025 గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలపై నిపుణుల సలహా తీసుకోవాలని, అవసరమైతే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

## ఆరు గ్యారెంటీల లాగే, 42 శాతం
## బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

మొదటిపేజీ తరువాయి

చేసేందుకు కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని, వారి కుట్రలు ఇప్పుడు పటాపంచలయ్యాయని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టినట్లే, ఇప్పుడు 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో మరో డ్రామాకు తెరతీశారని హరీశ్ రావు ఆరోపించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, 22 నెలలుగా ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్లీలో డ్రామాలు సృష్టిస్తున్నారు తప్ప, అసలు పోరాటం చేయాల్సిన ఢిల్లీలో మౌనంగా ఉన్నారని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే, దానికి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా రేవంత్ రెడ్డి ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ఆయన ప్రశ్నించారు.
కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేసేందుకే ప్రభుత్వం తూతూమంత్రంగా జీవో ఇచ్చి చేతులు దులుపుకుందని హరీశ్ రావు ఆరోపించారు. "55 ఏళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, బీసీ రిజర్వేషన్ల కోసం ఏనాడూ చిత్తశుద్ధితో పనిచేయలేదు. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీలపై కపట ప్రేమ చూపిస్తోంది. మీకు నిజంగానే బీసీలపై ప్రేమ ఉంటే, మీ జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీలో పోరాటం చేయండి. పార్లమెంటులో ఈ అంశంపై చట్టం చేయించి, దాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించండి. అప్పుడే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుంది" అని ఆయన సవాల్ విసిరారు.
బీసీల హక్కుల కోసం ఢిల్లీ వేదికగా చేసే పోరాటంలో అఖిలపక్షాలను భాగస్వామ్యం చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి డ్రామాలు ఆపి, బీసీల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హరీశ్ రావు హితవు పలికారు.

# అమ్మలా ఆలోచిస్తున్నా



మొదటిపేజీ తరువాయి

ఎండగట్టడమే లక్ష్యంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు.ప్రస్తుతం చేపట్టిన నియామకాల ను వెంటనే రద్దు చేసి, మళ్లీ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆశిస్తున్నట్లు కవిత తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ఒత్తిడితోనైనా ప్రభుత్వం స్పందించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆమె అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన తీర్మానాన్ని గవర్నర్‌కు, ముఖ్యమంత్రికి అందజేస్తామని ఆమె పేర్కొన్నారు.తెలంగాణ విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించేది లేదని కవిత హెచ్చరించారు. అభ్యర్థులకు తమ సంస్థ 'జాగృతి' ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.



# కాంగ్రెస్ అంటేనే మోసం

- "కాంగ్రెస్ బాకీ కార్డు"తో ఇంటింటికీ ఇంటింటికీ తిరిగి ఏ వరానికి ఎంత బాకీ పడ్డారో కాంగ్రెస్ బాకీ కార్డులను పంచి, ప్రజలకు తెలియజేయాలి..
- తాండూరు మాజీ ఎమ్మెల్యే
- పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు, అక్టోబర్ 9(ప్రజా స్వరం):**

"కాంగ్రెస్ బాకీ కార్డు" తో ఇంటింటికీ ఇంటింటికీ తిరిగి ఏ వర్గానికి ఎంత బాకీ పడ్డారో కాంగ్రెస్ బాకీ కార్డులను పంచి, ప్రజలకు తెలియజేయాలి అని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరు లోని ఆయన నివాసంలో గురువారం "కాంగ్రెస్ బాకీ కార్డు" లను ఆవిష్కరించారు. ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి, అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని 22 నెలలు గడుస్తున్నా ఒక్క పథకమూ సక్రమంగా నెరవేర్చకుండా.. వాటి ఊసే ఎత్తకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. అడ్డగోలు హామీలతో, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, కాంగ్రెస్ ఒక్కొక్కరికి ఎంత బాకీ ఉందో చెప్పడానికి ఈ "కాంగ్రెస్ బాకీ కార్డు" బ్రహ్మాస్త్రంలా పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి చైతన్యవంతం చేయాలని తాండూర్ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.





# పెద్ద ఉమ్మెంతల్ గ్రామంలో బీ ఆర్ ఎస్ లో చేరికలు

**పరిగి, అక్టోబర్ 9(ప్రజా స్వరం):**

పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతల్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్లు, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీ ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. పేదల సంక్షేమం కోసం బీ ఆర్ ఎస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు.



# గ్రామ అభివృద్ధిలో ప్రతీ వాలంటీర్ విద్యార్థినులు చురుకుగా పాల్గొనాలి

- ప్లాస్టిక్ రహిత గ్రామం నిర్మించాలి:
- మున్సిపల్ కమిషనర్ కె చంద్రశేఖర్....

**శామీర్ పేట అక్టోబర్ 9(ప్రజాస్వరం)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు ఆలియాబాద్ మున్సిపల్ పరిధిలోని మజీద్ పూర్ లో గురువారం ఏడు రోజుల గ్రామ శిబిరం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలియాబాద్ మున్సిపల్ కమీషనర్ కె. చంద్రశేఖర్ వాలంటీర్లకు ఎన్ ఎస్ ఎస్ క్యాప్ లు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కమిషనర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతీ వాలంటీర్ విద్యార్థినులు చురుకుగా పాల్గొనాలని, ప్లాస్టిక్ రహిత గ్రామం నిర్మించాలని, అందుకు గ్రామ ప్రజలంతా విద్యార్థులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా ఎ.చేతన, మాట్లాడుతూ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులలో సేవా దృక్పథంతో పాటు సామాజిక స్పృహ, గ్రామ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డా. వి స్రవంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అనిత, పీడి డా.హైమావతి అధ్యాపక బృందం, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ,గ్రామ వార్డు రెవెన్యూ ఆధికారి వేణుగోపాల్, మహిళ సంఘాల సభ్యులు, బిల్ కలెక్టర్ అబ్బాగొని వీరేష్‌గౌడ్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, విద్యార్థినులు పాల్గొన్నారు.


# కష్టపడి పని చేసిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో విలువలేదు

- కాంగ్రెస్ నుండి బీ ఆర్ ఎస్ లో చేరిన ఎస్టి సెల్ నాయకులు

**తాండూరు, అక్టోబర్ 9(ప్రజా స్వరం):**

తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఎర్రగడ్డ తండాలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎస్టీ విభాగం నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత మాజీ సీఎం కేసిఆర్ కే దక్కుతుందని. ఎస్టిలను ఆదుకున్నది బీఆర్ఎస్ పార్టీనే అని వారు అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యకుడు మాట్లాడుతూ ఎస్టిలను ఆదుకున్నది బీఆర్ఎస్ పార్టీనే..తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత మాజీ సీఎం కేసిఆర్ కే దక్కుతుంది. కాంగ్రెస్ పార్టీలో ముందు నుంచి ఉన్న నాయకులకు కార్యకర్తలకు ప్రాధాన్యం లేదు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అధికారంలోకి వచ్చాక న్యాయం జరగలేదు అని వాపోయారు. దశాబ్దాలుగా ర్యకర్తలు వాపోయారు. పార్టీలో చేరిన వారిలో నారాయణ, శంకర్, గోపాల్, గోపాల్ చవాన్, మోహన్ సింగ్, జగన్, లక్ష్మణ్, రాము తదితరులు ఉన్నారు. వాటిలో చేరిన వారికి పైలెట్ రోహిత్ రెడ్డి గారు బిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు.






# రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ఎన్నికల నియమావళి తప్పనిసరి

- రెచ్చగొట్టే విధానంగా వ్యాఖ్యలు చేయొద్దు....
- ముందస్తు అనుమతి మాత్రమే ఊరేగింపు....
- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్ అక్టోబర్ 09 (ప్రజా స్వరం)**

మెదక్ ఎంపీడీఓ కార్యాలయం, హవేలీ ఘనపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల దాఖ ల సందర్భంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని సూచించారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు సందర్భంగా ఊరేగింపులు నిర్వహించాలనుకుంటే, ముందుగా పోలీస్ శాఖ అధికారుల నుండి అనుమతి పొందాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత ప్రాంత పోలీసులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. అదనపు ఎస్పీ అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి సమగ్ర సూచనలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ వచ్చే వారికి కొన్ని ముఖ్య సూచనలు చేశారు. అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలని, ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలని అన్నారు. కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడరాదని అన్నారు. వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలని, వాహనాలపై రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీతో పాటు వాహనం నంబర్, అభ్యర్థి పేరు స్పష్టంగా విండ్స్ క్రీన్ పై ప్రదర్శించాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదని అన్నారు. నామినేషన్ సమర్పించడానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి తన అనుచరులు, మద్దతుదారులు మొదలైన వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయనికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అనుమతించబడుతుందని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి, మరో ఇద్దరికి మాత్రమే అనుమతించబడుతుందనీ అన్నారు.



# సమాచార కమిషనర్ ను సన్మానించిన హైకోర్టు న్యాయవాది

**మంథని/పెద్దపల్లి,అక్టోబర్09(ప్రజా స్వరం):**

మంథని పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది బుద్ధార్తి నవీన్ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు.ఇటీవలే తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ గా అయోధ్య రెడ్డి నియామకమైన విషయం తెలిసిందే.ఆయన నియామకం పట్ల న్యాయవాదుల బ్యాచ్ మేట్స్ కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లాకు చేరుకున్న స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు

**మెదక్ అక్టోబర్ 09 (ప్రజా స్వరం)**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లాకు సాధారణ పరిశీలకులు వాసం వెంకటేశ్వర్ రెడ్డి, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ బాబు లు మెదక్ జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఇరువురు జిల్లాలో స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయ లెక్కలు, ఎన్నికల విధానాన్ని తెలుసుకోనున్నారు.





# ఆర్బిఐ మంచి ఉద్యోగ అవకాశాలు

- ఆర్బిఐ ఏజిఏం లక్ష్మి శ్రవ్య..
- ఎస్పి ఆర్ కాలేజీలో ఫైనాన్సియల్ లీటరసి సమావేశం...

**శామీర్ పేట అక్టోబర్ 9(ప్రజాస్వరం)**

ఆర్థిక అక్షరాష్యత కేంద్రం శామీర్ పేట వారి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ఎస్ పి ఆర్ కాలేజీ లో ఏర్పాటు చేసిన ఫైనాన్సియల్ లీటరసి సమావేశంలో ఆర్బిఐ ఏజిఏం లక్ష్మి శ్రవ్య పాల్గొని మాట్లాడుతూ...డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఆర్బిఐలో ఉన్న ఉద్యోగాల గురుంచి ఆర్బిఐ వెబ్ సైట్ సర్చ్ చేసుకుని ప్రతి ఒక్కరు ఆర్బిఐ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఆర్బిఐలో ఉద్యోగ సాధిస్తే కలిగే ప్రయోజనాలు వివరించారు. అనంతరం జిల్లా ఎల్ డిఏం శివప్రసాద్ మాట్లాడుతూ ఆర్థికం గా ఎదగాలి అంటే ముందుగ వస్తున్న ఆదాయం నుండి పొదుపు చేసుకోవటం అలవాటు చేసుకోవన్నారు.ఆ పొదుపు ఆర్బిఐ గుర్తింపు పొందిన సంస్థలలో మాత్రమే చేసుకోవాలని, ప్రవేట్ వ్యక్తులను గని సంస్థలను గని నమ్మి మోసపోవద్దని అన్నారు. వృధా ఖర్చులు చేయకుండా తమ కుటుంబ అవసరాల కోసం మాత్రమే డబ్బులు ఖర్చులు పెట్టుకుని మిగతా డబ్బులు పొదుపు చేసుకోవాలన్నారు. బ్యాంకు ఖాతా లేకుంటే జరిగే నష్టాలను గురించి వివరిస్తూ, బ్యాంకులో ఖాతా తెరవటంతో కలిగే ప్రయోజనాలు, రుణాలు, సాధరణ భద్రత పథకాలు ఖాతా దారునికి లభిస్తాయని, 18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ భద్రత పథకాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాష్యత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజు, కౌన్సిలర్స్ జ్యోతి, సౌందర్య, విమల తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ నాయకులు మేకల కావ్యను ముందస్తు అరెస్టు చేసిన జవహర్ నగర్ పోలీసులు

## బస్సు భవన్ ముట్టడి నేపథ్యంలో బిఆర్ఎస్ నేతల అరెస్టు

**జవహర్ నగర్, ( ప్రజాస్వరం):**

ఇటీవల ఆర్టీసీ చార్జీలను పెంపును నిరసిస్తూ గురువారం బిఆర్ఎస్ పార్టీ బస్సు భవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ నాయకులు మాజీ మేయర్ కావ్య, అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ జిట్టా శ్రీనివాస్ రెడ్డి తదితరులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకురాలు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ... మహిళలకు ఫ్రీ బస్సు పథకం పేరుతో ప్రచారం చేసుకుంటూ మరోవైపు విపరీతంగా ఆర్టీసీ చార్జీలను పెంచి ఇతరులపై ప్రభుత్వం పెను భారాన్ని మోపుతుందని పెను భారాన్ని మోపుతుందని అన్నారు. ప్రజల పక్షాన బిఆర్ఎస్ ప్రభుత్వం పోరాడుతుంటే అరెస్టు చేపట్టడం దారుణం అన్నారు. ఉద్యమాలు అరెస్టులు మాకు కొత్త కావని ఎన్ని నిర్బంధాలు ఉన్నా మేము ప్రజల కోసం పోరాడుతానే ఉంటామని అని అన్నారు.

## కాంగ్రెస్ కు 42 శాతం బీసీ రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి లేదు

- **రేవంత్ రెడ్డి రాజకీయ డ్రామాలు ఆపితే మంచిది: బిఆర్ఎస్ నాయకుడు బండకింది ప్రసాద్ గౌడ్**

**జవహర్ నగర్, సెప్టెంబర్ 9, ( ప్రజాస్వరం):**



రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలవేళ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఎన్నికల్లో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పేరిట నయవంచన పాల్పడుతుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన బిఆర్ఎస్ నాయకుడు బండకింది ప్రసాద్ గౌడ్ ఆరోపించారు. గురువారం జవహర్ నగర్ లో విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలుగా కాలయాపన చేసి తిర నోటిఫికేషన్ సమయంలో బీసీ తను అయోమయానికి గురి చేస్తుందన్నారు. రిజర్వేషన్ల కల్పనకు రాజ్యాంగబద్ధంగా చేపట్టాల్సిన ప్రక్రియ చేపట్టకుండానే 42శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్ట బద్ధత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన ముఖ్యమంత్రి రేవంతు రెడ్డి రాజకియాలు చేస్తున్నారని. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ ద్వారా షెడ్యుల్ 9లో చేర్పించాలి డిమాండ్ చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకోసం అఖిల పక్షాలను భాగస్వామ్యం చేసి ఢిల్లీ వేదికగా పోరాటం పోరాటం చేయాలని అందుకోసం బి ఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు బీసీల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు.




## గర్భిణీలు బాలింతలు పోషకాహారం తీసుకోవాలి ; సిడిపిఓ చంద్రకళ

**మాడుగులపల్లి అక్టోబర్ 9(ప్రజా స్వరం)**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో మాడుగులపల్లి మండల పరిధిలోని కుక్కడం కేజీబీవీ పాఠశాలలో పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ పాల్గొని అనంతరం మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిరుధాన్యాలు పోషకాహారాలు తీసుకోవాలని అన్నారు కిషోర్ బాలికలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన చేశారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపెర్వైసోర్స్ నాగమణి, లక్ష్మి, కేజీబీవీ ఉపాధ్యాయురాలు జ్యోతి, ఝాన్సీ ,అంగన్వాడీ టీచర్స్ ఊర్మిళ, జానకి , రజిత ,సుశీల , ఆశాలు కిషోరబలికలు పాల్గొన్నారు

# ఊషన్నపల్లి పాఠశాల పిల్లలకు టై,బెల్టుల వితరణ

- **తన సొంత డబ్బులతో టై, బెల్టులు కొనిచ్చిన ఈర్ల సమ్మయ్య.**

**పెద్దపల్లి,అక్టోబర్09(ప్రజా స్వరం):**



పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తన పాఠశాల పిల్లలకు టై,బెల్టులు,గుర్తింపు (ఐడి) కార్డులను కొనిచ్చారు.తన సతీమణి ఈర్ల సునీత సహకారంతో రూ. 6,500 విలువైన టై, బెల్టులు, గుర్తింపు (ఐడి) కార్డులను మంథనిలోని తన ఆప్త మిత్రుడు ఎంవిఆర్ వెంకటేష్ వద్ద నుంచి తెప్పించి గురువారం పాఠశాల పిల్లలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేడ్ల సునీత మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పాఠశాల అభివృద్ధికి,పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని ,పిల్లల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించి వారిని విజ్ఞానవంతులను చేయుటకు ఆయన పరితపిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య చేస్తున్న విద్యారంగంతో పాటు ఇతర సామాజిక సేవలను ఆమె కొనియాడారు.అనంతరం ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పిల్లలు పాఠశాలలో కంటే ఇంటి వద్దనే ఎక్కువ సమయం ఉంటారని,తల్లిదండ్రులు పిల్లల చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని,పిల్లలకు చక్కటి విద్యను అందిస్తున్నామన్నారు.తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని ఆయన తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నరెడ్ల సునీత,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయినిలు మంద శ్రీవాణి,ఎడ్ల స్రవంతి,తల్లిదండ్రులు,మంద లక్ష్మీరాజయ్య,పిల్లలు,పలువురు పాల్గొన్నారు.

## లాల్ గాడి మలక్ పేట దళితవాడలో పర్యటించిన ఎంపి ఈటల రాజేందర్

- **మురికి కాలువ సమస్యపై స్పందించిన ఎంపి**

**శామీర్ పేట అక్టోబర్ 8(ప్రజాస్వరం)**



ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం శామీర్ పేట మండలం లాల్ గాడిమలక్ పేటలోని దళితవాడలో బిజెపి నాయకులతో కలిసి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్సి కాలనీలో పొలాలకు వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న డ్రైనేజిని ఎంపి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎస్సి కాలనీ డ్రైనేజి ఏర్పాటుకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, మాజి అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కొర్వి కృష్ణ, మాజి అధ్యక్షుడు కైర యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.



## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ మహిళా అదృశం

**జవహర్ నగర్ సెప్టెంబర్ 9, (ప్రజాస్వరం):**

జవహార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా అదృష్టమైన సంఘటన చోటుచేసుకుంది పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకార... పోలీస్ స్టేషన్ పరిధిలోని హకీంపేట్ లో నివసించే రాజేశ్వరి కూతురు వాణి కి వెస్ట్ మారేడు పెల్లికి చెందిన కుమార్ తో 2012లో వివాహం జరిగింది అయితే కుమార్ ఇటీవల మరో మహిళను వివాహం చేసుకోవడంతో కూతురికి అల్లుడు కి మధ్య గొడవ జరిగింది దీంతో వాణి హకీం పేటలోని తన తల్లి రాజేశ్వరి ఇంటికి వచ్చి ఉంటుంది బుధవారం ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయింది దీంతో తల్లి రాజేశ్వరి చుట్టుపక్కల తెలిసిన వారి వద్ద బంధువుల వద్ద వెతికిన కూతురు ఆచూకీ తెలియకపోవడంతో గురువారం జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## సైబర్ నేరగాళ్ల యువత అప్రమత్తంగా ఉండాలి

- **తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం టీం లీడర్ ఆస రామారావు.**

**దౌల్తాబాద్ అక్టోబర్ 9 ( ప్రజా స్వరం)**



సైబర్ నేరాలు ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆన్లైన్ గేమ్స్ వీడియోల పట్ల మాయమాటలు చెప్పి మోసం చేస్తూ డబ్బులు కాజేస్తారని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం టీమ్ లీడర్ ఆశ రామారావు అన్నారు. గురువారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఓటు హక్కు వినియోగం, పచ్చదనం పరిసరాల పరిశుభ్రత, ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల పాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవి కుమార్ ఆదేశాల మేరకు రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఓటు హక్కు వినియోగం, పచ్చదనం పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ నియంత్రణ, వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకునే జాగ్రత్తలు, ప్లాస్టిక్ నిషేధం, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆటపాటలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించడమైనది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వరుసగా కురుస్తున్న వర్షాలతో గ్రామాలలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ప్రజలందరూ ఎవరికి వారు స్వచ్ఛందంగా పారిశుద్ధ్యం పరిశుభ్రత కోసం సహకరించాలన్నారు. ఈ అంశాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం చీకోడు నర్సింలు, బిట్ల ఎల్లం, తుమ్మల ఎల్లం, సందుర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్ నర్సీపట్నం పర్యటన అట్టర్ ఫ్లాప్

- **మాజీ మంత్రి, ఏపీ డబ్ల్యూసీఎఫ్సీ ఛైర్మన్ పీతల సుజాత**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

రాష్ట్రంలో అల్లర్లు, అలజడులు సృష్టించడమే జగన్ పని అని... నేడు జగన్ నిర్వహించిన నర్సీపట్నం పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి, ఏపీ డబ్ల్యూసీఎఫ్సీ ఛైర్మన్ పీతల సుజాత మండిపడ్డారు. ఈ మేరకు ఆమె గురువారం మీడియాతో మాట్లాడారు. పర్యటనల పేరుతో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాలనే కుట్రలకు వైసీపీ తెరతీసింది. మాస్క్ అడిగిన పాపానికి దళితుడైన డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడని ముద్ర వేసి చంపేశారు. రాజకీయంగా జగన్ దిగజారిపోయారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో డా.బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వాళ్లే నిప్పు పెట్టి... రాష్ట్ర వ్యాప్తంగా అల్లర్లకు కుట్ర పన్నారు. కూటమి ప్రభుత్వం సమగ్రంగా విచారణ చేయగా వైసీపీ సర్పంచ్ గోవిందయ్య హస్తం ఉందని బయటపడింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలోతొక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారు. వైసీపీ హయాంలో దళితులను ఊచకోత కోశారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు. వైసీపీ హయాంలో అంబేద్కర్ ను అవమానించారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి పేరు మార్చి జగన్ పేరు పెట్టుకున్నాడు. దళితుల మధ్య అలజడులు గొడవలు సృష్టించి రాజకీయ లబ్ధిపొందాలని జగన్ చూస్తున్నారు. దళితులంతా ఏకమై మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయి. ఇది జగన్ గుర్తు పెట్టుకోవాలి. ప్రజలు మీకు 11 సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదు. రేపు ఆ 11 కూడా మీకు ఉండవని జగన్ గుర్తుపెట్టుకోవాలి.



# బీసీఏ కులాల హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు కాంగ్రెస్‌లో చేరిక

**దౌల్తాబాద్ అక్టోబర్ 9 ప్రజా స్వరం:**

దుబ్బాక నియోజకవర్గ ఇంఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీనే సామాజిక న్యాయం, పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకయ్య, మండల అధ్యక్షుడు పడాల రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, కర్నాల శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, బాల్ షేకర్ రెడ్డి, ఇమ్రాన్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలి :ఏసిపి నర్సింలు

**దౌల్తాబాద్ అక్టోబర్ 9 ప్రజా స్వరం**

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ముందుకు సాగుతున్న తరుణంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ గురువారం జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి గడువు విధించింది. దానిలో భాగంగానే రాయపోల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, గజ్వేల్ ఏసిపి నర్సింలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల నిర్వహణలో భాగంగా అభ్యర్థులను నామినేషన్లు దాఖలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. జెడ్పిటిసి అభ్యర్థులు నామినేషన్ వేయడానికి మొదటి కేంద్రం, రెండో కేంద్రంలో ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి మంతూర్, అనాజీపూర్, రాయపోల్, కొత్తపల్లి నాలుగు ఎంపీటీసీ స్థానాల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలి. మూడవ కేంద్రంలో ఎల్కల్, వడ్డేపల్లి, రామారం, రాంసాగర్ స్థానాల ఎంపిటిసి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మూడు కేంద్రాలలో ముగ్గురు రిటర్నింగ్ అధికారులు నామినేషన్ పత్రాలను స్వీకరిస్తారు. అలాగే అభ్యర్థులకు అనుమానాలు నివృత్తి చేయడానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్లు స్వీకరించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ షేక్ లతీఫ్, తహసిల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీవో జేమ్లా నాయక్, ఎస్ఐ మానస, ఆర్ఐ రాజమల్లు, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్, ఎంపీవో పరమేశ్వర్, ఏపీవో రాములు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎంతో మాట్లాడి నెట్వర్క్ ఆసుపత్రుల సమస్యల్ని పరిష్కరిస్తా

- **ఎన్టీఆర్ వైద్య సేవల్ని ఆపొద్దు**
- **వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాల సమస్యల్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. విజయవాడలో గురువారంనాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ "సేవల్ని ఆపొద్దని నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలకు కోరుతున్నాను. కూటమి ప్రభుత్వం అధికారంలోచ్చేనాటికి దాదాపు రూ. 2,500 కోట్ల మేర బకాయిలు గత ప్రభుత్వం పెట్టిపోయింది. రూ. 3,800 కోట్లు నెట్వర్క్ ఆసుపత్రులకు కూటమి ప్రభుత్వం చెల్లించింది. రూ. 670 కోట్ల వరకు అధికారులు అప్లోడ్ చేశారు. మరో రూ. 2,000 కోట్లు స్క్రూటినీలో ఉన్నాయి. నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలను నిరంతరం సంప్రదిస్తున్నాం. ఆసుపత్రుల యాజమాన్యాల ప్రతినిధులు కూడా పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా అర్థం చేసుకుంటున్నారు. పేదలకు నిరంతరాయంగా ఎన్టీఆర్ వైద్య సేవలందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని కూడా వాళ్ళు అర్థం చేసుకుంటున్నారు. కానీ బిల్లులు చెల్లించకుండా ఆసుపత్రి నడపడం అసాధ్యం అనే విషయం మాకు కూడా తెలుసు. ఇటివలే మరో రూ.250 కోట్లు విడుదల చేశాం. నెట్వర్క్ ఆసుపత్రుల సమస్యల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాను. ప్రజారోగ్యం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. అనేక కష్టాలను, ఒత్తిళ్లను తట్టుకుంటూ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు సేవలందిస్తున్నాయి. ప్రభుత్వం వైపు నుంచి వారికి పూర్తి సహకారం ఉంటుంది. గత ప్రభుత్వం పూర్తిగా ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి పెట్టిపోయిన బకాయల కారణంగా ఈ ఇబ్బందికర పరిస్థితి వచ్చింది. సేవల్ని ఆపొద్దు అని కోరుతున్నాం " అని మంత్రి కోరారు.



# శౌరిపూ పూర్ లో మొక్కజొన్నలో కొత్త విజయ గాథ

- **సంగమేశ్వర ఎరువుల సంస్థ ఆధ్వర్యంలో విత్తనంపై రైతులకు అవగాహన**

**దౌల్తాబాద్, అక్టోబర్ 9 (ప్రజాస్వరం):**

దౌల్తాబాద్ మండల పరిధిలోని శౌరిపూర్ గ్రామంలో ప్రముఖ వ్యవసాయ సంస్థ సంగమేశ్వర ఎరువుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు మొక్కజొన్న విత్తనం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన శివారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి పండించిన మొక్కజొన్న తోటలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గోలి సంతోష్ గుప్త , శ్రీ వెంకటేశ్వర రైతు సేవా కేంద్రం, గజ్వేల్ యజమాని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం వాతావరణం అనుకూలంగా లేకపోయినా, కొత్త రకం మొక్కజొన్న విత్తనం అడ్డంకులు లేకుండా బాగా పండిందని, తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడి ఇస్తుందని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు అరవింద్, రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఈ విత్తనం రైతులకు లాభదాయకమని, సరైన విధానాలతో సాగు చేస్తే మరింత మంచి ఫలితాలు సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమానికి శౌరిపూర్, మల్లేశపల్లి గ్రామాల నుండి పలువురు రైతులు హాజరై పంటను పరిశీలించారు. పుష్కలంగా పండిన మొక్కజొన్నను చూసి రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



# స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

- **ప్రజల్లోకి వెళ్లడానికి మరింత సమయం దొరికింది**
- **సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**దౌల్తాబాద్ అక్టోబర్ 9 ప్రజాస్వరం :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతున్నదని నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ,ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని ఆయన తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అవలంభించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార శైలి, ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లడం, ప్రతిపక్షాల విమర్శలకు ఎప్పటికప్పుడు ధీటుగా బదులివ్వడం, సోషల్ మీడియాలో జరిగే అసత్య ప్రచారాలను ఎదుర్కొని.ప్రజలకు నిజాలు తెలియజేయడం వంటి పలు అంశాలు సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు, నాయకులకు టికెట్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యం ఇస్తామన్నారు.టికెట్ల కేటాయింపు విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు.నాయకుల మధ్య సమన్వయ లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరువ చేయాలన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను బలంగా తిప్పికొడుతూనే, ప్రజలకు వాస్తవాలు తెలిపేలా కార్యకర్తలను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.



# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో సదానందం,ఏసీపీ నర్సింలు

**దౌల్తాబాద్, అక్టోబర్ 9 ప్రజాస్వరం**

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగాలని ఆర్డీవో సదానందం అన్నారు.గురువారం దౌల్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సిద్దిపేట ఆర్డీవో సదానందం, గజ్వేల్ ఏసీపీ నర్సింలు ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభ్యర్థులు సమర్పిస్తున్న నామినేషన్ పత్రాలను పరిశీలించి ఎటువంటి లోపాలు లేకుండా శ్రద్ధగా స్వీకరించాలని ఆర్డీవో సదానందం సూచించారు. అంతే కాకుండా నామినేషన్ దశలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ నర్సింలు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా కొనసాగేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.తొగుట సీఐ లతీఫ్, తహశీల్దార్ చంద్రశేఖర్ రావు,ఇంచార్జ్ ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రీ,ఎస్సై గంగధర అరుణ్ కుమార్ తదితరులున్నారు.

# ముబారస్ పూర్ లో సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థుల ఇబ్బందులు

**దౌల్తాబాద్, అక్టోబర్ 9 (ప్రజాస్వరం):**

మండలంలోని ముబారస్పూర్ గ్రామంలో ఉన్న సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు ప్రస్తుతం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు కూర్చునే చోటు, టేబుల్‌లు, కుర్చీలు లేని కారణంగా వారు ఇసుకపై కూర్చుని భోజనం చేయాల్సి వస్తోంది. ఇలా ఇసుకపై కూర్చోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రమాదం ఏర్పడుతుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల భోజనం సమయంలో కనీస సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్‌తో తల్లిదండ్రులు పాఠశాల నిర్వాహకులను మరియు విద్యాశాఖ అధికారులను కోరుతున్నారు. విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా పాఠశాలలో భోజనశాల, టేబుల్‌లు, కుర్చీలు లేదా షెడ్ వంటి వసతులు త్వరగా ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు





## 'స్టే' బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే..

- రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్స్ ను ఎత్తుకుంది
- గవర్నర్ కు బిల్లు పంపించి 3 నెలలు కూడా ఓపిక పట్టలేదు
- జీవో ఇచ్చి షెడ్యూల్ ప్రకటించడం వెనక ఉన్న మతలబేంటి?
- బీజేపీపై బద్నాం నెట్టివేస్తున్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం:**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ పై స్టే విధించిందని, ఈ స్టేకు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు డిమాండ్ చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు కేసును నాలుగు వారాలకు వాయిదా వేసిందని, కోర్టు స్టే విధించడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలే కారణమని విమర్శలు చేశారు. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎత్తుకుందని మండిపడ్డారు. నియమ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశానికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. బీజేపీ ఎంపీ ఆర్ కృష్ణయ్య ఇంప్లీడ్ పిటిషన్ కూడా వేశారని రాంచందర్ రావు తెలిపారు. గవర్నర్ కు బిల్లు పంపించి మూడు నెలలు కూడా అవ్వలేదని, ప్రభుత్వం ఏమాత్రం ఓపిక పట్టలేదని ఫైరయ్యారు. జీవో ఇచ్చి షెడ్యూల్ ప్రకటించడం వెనక ఉన్న మతలబేంటని రాంచందర్ రావు ప్రశ్నించారు. కేవలం బీజేపీని బద్నాం చేసేందుకే ఈ నాటకాలని విరుచుకుపడ్డారు. హైకోర్టు స్టేకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని, వెంటనే సర్కార్ సుప్రీంకోర్టుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రాజకీయ స్వలాభం కోసం బీసీల హక్కులను కాంగ్రెస్ పణంగా పెట్టిందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసలు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్లు వేసినవారు కాంగ్రెస్ కు చెందినవారేనని రాంచందర్ రావు ఆరోపించారు. ఇదిలా ఉండగా తొలుత సినీ నటుడు జేఎల్ శ్రీనివాస్, మాజీ సైనికుడు, బ్యాంకు రిటైర్డ్ అధికారి జీఎల్ కృష్ణారావు, భగవద్గీత ఫౌండేషన్ సీఈవో స్వాతి మీనన్ రాంచందర్ రావు అధ్యక్షతన నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపలో చేరారు. కాగా వారికి రాంచందర్ రావు కండువా కప్పి ఆహ్వానించారు.

## అప్రజాస్వామికం,దుర్మార్గం..

- భావప్రకటనా స్వేచ్ఛ హరించడమే..
- ప్రభుత్వ నిర్ణయం అమలు చేస్తే ఆక్రందన సభ పెట్టే పని మాకేంటి.?
- మామిడి రైతులతో చెలగాటం వద్దు..
- మామిడి రైతు సంఘం విజ్ఞప్తి.!

**చిత్తూరు,అక్టోబర్ 9(ప్రజాస్వరం):**

మామిడి రైతులు తమగోడును శాంతి యుతంగా, ప్రజాతంత్ర పద్దతుల్లో తెలియ పరచు కొనేందుకు సైతం అవకాశం ఇవ్వక పోవడం అత్యంత దుర్మార్గంమని, హేమమైన చర్య అని ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా. టి. జనార్ధన్, సి. మునీశ్వర్ రెడ్డి లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

ఉమ్మడి చిత్తూరు జిల్లా లో గత నాలుగు నెలలు గా తోతాపురి మామిడి సరఫరా చేసిన 50వేల మంది రైతుల బిల్లుల కోసం పడిగాపులు పడుతూ, తరచు శాంతి యుతంగా ఉద్యమిస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం దుర్మార్గం అన్నారు.

రైతు సంఘం తరపున,, తామేమీ గొంతెమ్మ కోర్కెలు కోరలేదని,, జూన్ మొదటి వారంలో ఇద్దరు జిల్లా కలెక్టర్ లు,,(తిరుపతి, చిత్తూరు) ఇద్దరు ఎంఎల్ఎలు(చిత్తూరు, పూతలపట్టు) తో పాటు,, రైతు సంఘం నేతలు,, గుజ్జు ఫ్యాక్టరీ యజమానుల సమక్షం లో త్రైపాక్షిక కమిటీ తీసుకొన్న నిర్ణయం మేరకు తోతాపురి మామిడి కి( 8+4)₹ 12 అమలు చేయమనే తాము గత నాలుగు నెలలు గా కోరుతున్నామని వారు తెలిపారు..

ఈ విషయం లో, జిల్లా కలెక్టర్ లిఖిత పూర్వక ఉత్తర్వులు ఇచ్చారని,, తదుపరి, రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు, అచ్చెన్నాయుడు,, చివరకు ఈ జిల్లా వాసి సియం సైతం పదే, పదే ₹12 చెల్లిస్తామంటూ తరచు ప్రకటనలు చేసిన విషయం మరచారా అంటూ ప్రశ్నించారు..

ప్రపంచ మామిడి దినోత్సవం రోజు (జూలై 22న) వందలాది రైతుల సమక్షం లో ఇద్దరు శాసన సభ్యులు,, ప్రభుత్వ నిర్ణయం దిక్కరిస్తే లైసెన్సు లు రద్దుచేయిస్తాం,,, పల్ప్ ఆమ్మనీయమని పలికిన మాటలు ఉత్తర ప్రగల్భాలేనాని వారు ఎద్దేవా చేశారు.




కేవలం 80మంది లోపు వున్న, పల్ప్ యజమానులు, ర్యాంపునిర్వాహకుల అత్యాశ కోసం,, 50 వేల మంది రైతులన్యాయ మైన ప్రయోజనాలు తాకట్టు పెట్టడమంటే, రైతు వ్యతిరేక ప్రభుత్వం గా భావించాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు రావాల్సిన ₹500 కోట్లు సత్వరం చెల్లించాలని అఖిల పక్ష పార్టీ ల తోడ్పాటు తో 15 తేదిన బంగారు పాళ్యం లో జరుగుతున్న ఆక్రందన సభకు, జిల్లా యంత్రాంగం,, శాసనసభ్యులు,, మద్దతు ఇవ్వక పోగా, సభకు అనుమతి నిరాకరించడ మంటే, ప్రభుత్వమే గుజ్జు యజమానుల సిండికేట్ కు తోడ్పాటు వుందని భావించాల్సి వస్తుందని వారు ఆరోపించారు..

బంగారు పాళ్యం సభ (హాల్ మీటింగ్ ) అనుమతి నిరాకరిస్తే తాము ప్రత్యామ్నాయంగా రోడ్ పైనే నిర్వహించు కోవాల్సివస్తుందని తెలిపారు.. ఇప్పటి కైనా ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరించి ( 8+4) ₹12 చొప్పున రైతుల ఖాతాల్లో వేస్తే ప్రభుత్వం నకు సహకరిస్తామని పేర్కొన్నారు..లేనిచో అక్టోబర్ 15 న ఆక్రందన సభ సందర్భంగా జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

## ఆరు గ్యారెంటీలు,420 హామీల మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ 42%బీసీ రిజర్వేషన్ల డ్రామా..

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి

**మక్తల్,అక్టోబర్ 9(ప్రజాస్వరం):**

ఆత్మకూరు మండలంలో బిజెపి నాయకులు సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని రాజీనామా చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు దుందుడుకు నిర్ణయాలతో ఆగమేఘాలమీద స్థానిక సంస్థల షెడ్యూల్ ని విడుదల చేసి, అత్యున్నత న్యాయ స్తానం చేత మొట్టికాయలు తిని, తెలంగాణ ప్రజల మనోభావాలను మంట గలిపిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి డిమాండ్ చేసారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా అని ఈ సందర్భంగా బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి ప్రశ్నించారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి ,గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేసారు తప్ప, బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని కోరాల్సిన రేవంత్ రెడ్డి, తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారు. బీసీల పట్ల తమకు నిజంగానే అపారమైన ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే మీ ముఖ్యమంత్రి స్థానంలో ఒక BC బిడ్డని కూర్చో బెట్టండి, 8 మంది BC ఎమ్మెల్యేలని మంత్రి స్థానంలో కూర్చోబెట్టండి అంతేగాని, BC ల పైన ప్రేమ ఉన్నట్లు నటిస్తూ తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీసి,స్థానిక సంస్థల ఎన్నికల రూపంలో చావు దెబ్బ తిన్న రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపండి. మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో మాట్లాడండి. పార్లమెంట్ లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చండి. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయండి. ఢిల్లీ వేదికగా రాజ్యాంగబద్దంగా యుద్ధ భేరి మోగించండి. ఉద్యమ పార్టీగా బిజెపి ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుంది.




## ఉప్పల్ ఎమ్మెల్యే గృహ నిర్బంధం

**కాప్రా,అక్టోబర్ 9(ప్రజాస్వరం):**

కుషాయిగూడ పోలీసులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సైనిక్‌పురి తనని వాసంలో గృహ నిర్బంధంలో ఉంచారు. ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన చలో బస్ భవన్ నిరసనలో పాల్గొనకుండా పోలీసులు అడ్డుకున్నారు. శాంతియుత నిరసనను అణచి వేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎమ్మెల్యే విమర్శించారు. ఛార్జీల పెంపును వెనక్కి తీసుకునేవరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

## ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్ల డ్రామా

- 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా?
- చిత్తశుద్ధి ఉంటే మీ జాతీయ నాయకులతో డిల్లీ వేదికగా కోట్లాట పెట్టండి
- చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్



**మొగుళ్లపల్లి,అక్టోబర్ 09, (ప్రజాస్వరం):**

మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని, 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంతు రెడ్డి, గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేసారే తప్ప, బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ ఆరోపించారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్ రెడ్డి, తెలివిగా దాన్ని పక్కదోవ పట్టించారన్నారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీసారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారని, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా డ్రామాలు ఆపి, మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు విషయంలో ఢిల్లీలో కొట్లాడి, పార్లమెంట్లో చట్టం చేయించి, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించాలన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేసి, ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలే తప్ప గల్లి ఉద్యమాలతో జరిగేది ఏమీ లేదన్నారు.



## బాకీ కార్డు ప్రజల బ్రహ్మాస్త్రం

- ఘనపూర్ మండల బీఆర్ఎస్ ఎన్నికల సంసిద్ధత సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,అక్టోబర్ 9 (ప్రజాస్వరం):**

కోర్టు తీర్పులతో సంబంధం లేకుండా ఎన్నికల సమరం కొనసాగించాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఘనపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ హామీల అమలులో విఫలమైందని ఆయన విమర్శించారు. "బాకీ కార్డులు ప్రజల బ్రహ్మాస్త్రం కావాలి," అని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనను "ప్రైవేట్ వ్యవస్థ"గా అభివర్ణించిన ఆయన, మహిళలు, రైతులు, నిరుద్యోగులకు హామీలు బకాయిలేనివిగా పేర్కొన్నారు. సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.



## విద్యార్థులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చెవులో పూలు పెట్టుకుని ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన

- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్

**పరకాల,అక్టోబర్ 09(ప్రజాస్వరం):**

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చెవిలో పూలతో నిరసన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్ హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను అన్ని రకాలుగా మోసం చేస్తుందని 8000 వేయిల కోట్ల పైచిలుకు స్కాలర్షిప్ విడుచెయ్యాలని అన్నారు అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని,ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టి పని చెయ్యాలని అన్నారు. లేని యెడల రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో అనేక ఉద్యమాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్,శివ,జశ్వంత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న స్థానంలో టీచర్ ని డిప్యూటేషన్ పై పంపించాలి.



- మరొక్క ఉపాధ్యాయుడిని కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి..

**వెంటనే మరొక టీచర్ ని పాఠశాలకి పంపించాలి..**

**విద్యార్థి తండ్రి గైని చంద్రమౌళి**
నలుగురు టీచర్లు ఉంటారని ఉపాధ్యాయులు మాట ఇవ్వడంతో తమ పిల్లల్ని పాఠశాలకు పంపించాం. ఇప్పుడు ఒక టీచర్ డిప్యూటేషన్ పై వెళ్లడం జరిగిందని తెలిసింది. నలుగురు టీచర్లు ఉంటేనే పిల్లలకు అన్ని సబ్జెక్టులు జరుగుతాయి. అధికారులు తగిన చర్యలు తీసుకోని మరొక టీచర్ ను నియమించాలని కోరుతున్నాం.

**చిగురుమామిడి,అక్టోబర్ 09(ప్రజాస్వరం):**

ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన ప్రమోషన్లలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గా పదోన్నతి పొందిన అందరూ విధులలో చేరకపోవడంతో కొన్ని పాఠశాలల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం 53విద్యార్థులు ఉండగా, 2025సంవత్సరంలో విద్యార్థులకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు ఉండడంతో నాణ్యమైన విద్యను అందిస్తామని పిల్లల తల్లిదండ్రులకు హామీ ఇచ్చి మరో 12మంది విద్యార్థులను పెంచి 65మంది పిల్లలతో పాఠశాలను సక్సెస్ ఫుల్ గా నడిపిస్తున్నారు.ఒక ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం,ముగ్గురు ఎస్ జి టి పోస్టులు మంజూరయ్యాయి.ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం రిటైర్డ్ కావడం, మరొక ఉపాధ్యాయుడు ప్రమోషన్ పై వెళ్లడం వల్ల కేవలం పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరని మండల విద్యాధికారి దృష్టికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మండల విద్యాధికారిని వర్క్ అడ్జస్ట్మెంట్ పై ఇద్దరు ఎస్టీజి ఉపాధ్యాయులను పాఠశాలకు కేటాయించినట్లు తెలిపారు. ఇటీవల వచ్చిన ప్రమోషన్లలో పాఠశాలకు సంబంధించిన ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఖాళీగా ఉన్న స్థానంలోపదోన్నతి పొందిన వారు చేరలేదు.ఇక్కడ డిప్యూటేషన్ పై పని చేస్తున్న మరో ఉపాధ్యాయురాలిని కరీంనగర్ అర్బన్ కి డిప్యూటేషన్ పై పంపించారు.హెచ్ఎం పోస్ట్ ఖాళీగా ఉండడం,ముగ్గురు టీచర్లే ఉండడం వల్ల తమ పిల్లలు తీవ్రంగా నష్టపోతున్నారని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంవత్సరం విజయవంతంగా నడుస్తున్న తరుణంలో ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపించడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999